# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 08 సెప్టెంబర్ 2024

Digital Edition


## రూ.5 కోట్ల భారీ విరాళం



ప్రజా గొంతుక డెస్క్

ప్రముఖ వ్యాపారవేత్త రవి రహేజా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్ల భారీ విరాళం అందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు.ఎన్నడూ లేనంతగా ఇటీవల కురిసిన వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. వరదలు, భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రజలను ఆదుకునేందుకు కార్పొరేట్ సంస్థలు, వ్యాపారవేత్తలు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా కె. రహేజా కార్పొరేషన్ గ్రూప్ అధినేత రవి రహేజా విరాళం అందించారు. ఈ సంస్థకు రియల్ ఎస్టేట్తో పాటు ఇతర విభాగాల్లోనూ పలు వ్యాపారాలు ఉన్నాయి.

## పలువురు ఐపీఎస్ ల బదిలీ.

### హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్



ప్రజా గొంతుక డెస్క్

తెలంగాణలో ఐదుగురు ఐపీఎస్లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో భాగంగా విజిలెన్స్ డీజీగా హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాసరెడ్డి బదిలీ అయ్యారు. హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్, ఏసీబీ డీజీగా విజయ్కుమార్ నియమితులయ్యారు.

## సోనూసూద్ భారీ విరాళం

ప్రజా గొంతుక డెస్క్



కష్టంలో ఉన్నవారికి నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తులలో సినీనటుడు సోనూసూద్ ఒకరు. కరోనా సమయంలో సోనూసూద్ చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాదు సోనూసూద్ సేవలు ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన సంగతి తెలిసిందే. సోనూసూద్ చేసిన సేవా కార్యక్రమాలకు యావత్ భారతదేశం అంతా శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తింది. కోట్లాది రూపాయలు ప్రజలకు విరాళంగా ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సంపై స్పందించారు. తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళం ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రానికి రూ. 2.5 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 2.5కోట్లు మొత్తం రూ. 5కోట్లు విరాళంగా ప్రకటించారు.

## ఖైరతాబాద్ మహాగణపతికి సీఎం రేవంత్రెడ్డి తొలి పూజ

### దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు..



ప్రజా గొంతుక డెస్క్

తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి సందడి షురూ అయ్యింది. వాడవాడలా దర్శనమిస్తున్నాడు గణనాథుడు. గణేష్ నవరాత్రులంటే అందరికి మొదటిగా గుర్తొచ్చే ఖైరతాబాద్ గణనాథుడు ఈసారి శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమిస్తున్నాడు.తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి సందడి షురూ అయ్యింది. వాడవాడలా దర్శనమిస్తున్నాడు గణనాథుడు. గణేష్ నవరాత్రులంటే అందరికి మొదటిగా గుర్తొచ్చే ఖైరతాబాద్ గణనాథుడు ఈసారి శ్రీసప్తముఖ మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమిస్తున్నాడు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్లో కొలువైన సప్తముఖ మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఇక్కడ గణేశ్ వేడుకలను ప్రారంభించి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి 70 అడుగుల ఎత్తులో వినాయకుడి విగ్రహాన్ని సిద్ధం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి వినాయకుడిని దర్శించుకుని తొలి పూజలు నిర్వహించారు. గణేశ్ ఉత్సవ సమితి నిర్వాహకులు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షి మహాగణపతిని దర్శించుకున్నారు.70 ఏళ్లుగా భక్తి శ్రద్ధలతో ఖైరతాబాద్ గణేశ్ నవరాత్రి వేడుకలను ఉత్సవ కమిటీ నిర్వహించడం అభినందనీయమన్నారు సీఎం రేవంత్రెడ్డి. అందరి పూజలు, దేవుడి ఆశీస్సులతో వరదల నుంచి బయటపడ్డామని పేర్కొన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఖైరతాబాద్ బడా గణేషుడిని దర్శించుకున్నారు. నిర్వాహకులు, పూజారులు గవర్నర్కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. లంబోదరుడికి హారతిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, అందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు గవర్నర్ చెప్పారు. పలువురు ప్రముఖులు సైతం ఖైరతాబాద్ గణేషుడిని దర్శించుకుని పూజలు చేశారు.మరోవైపు మహాగణపతి వద్ద భారీ బందోబస్తు చేపట్టారు. ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక పిలుపు

ప్రజా గొంతుక డెస్క్



విజయవాడలో చవితి వేళ ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయి. వదర బీభత్సం నుంచి విజయవాడ క్రమేణా బయట పడుతోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బాధితులకు అండగా పలువురు ముందుకు వస్తున్నారు.అన్ని రంగాల ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తున్నారు. వరద బాధితులు నగరం వీడి వెళ్లారు. వరదలు ముంచెత్తడంతో వినాయకచవితి పండగ సందడి కనిపించడంలేదు. ఇదే సమయంలో పండుగ వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక పిలుపు నిచ్చారు.వరదల వేళ విజయవాడలో కృష్ణమ్మ, బుడమేరు వరదలకు విజయవాడ వన్టౌన్ ప్రాంతం అతలాకుతలం కావడంతో ఆ ప్రాంతంలో ఏటా కనిపించే వినాయక చవితి కోలాహలం ఇప్పుడు కనిపించడంలేదు. ఇంకా వరద ముంపులోనే ఆ ప్రాంతాలు కొనసాగుతుండడం విద్యుత్తు సరఫరా లేకపోవడం, ఇళ్లు అపరిశుభ్రంగా ఉంటోన్న తరుణంలో విఘ్నవినాశకా తమ అవస్థలు తీర్చాలని వేడుకుంటున్నారు.పండుగ సందడి స్తబ్ధుగానే ఉంది. వరద దెబ్బకు పంటలు నష్టపోవడంతో పండ్లు, పూల ధరలకు రెక్కలు వచ్చాయి. స్తబ్ధుగా విజయవాడ ఏటా వినాయక విగ్రహాలు, పండ్లు, పూలు, పత్రిల కొనుగోలుతో సందడిగా ఉండే మార్కెట్, ప్రధాన రహదారులు వరదల వల్ల బోసిపోయి కనిపిస్తున్నాయి. పూలు, పండ్లు దుకాణాల వద్ద ఓ మోస్తరు రద్దీ కనిపిస్తోంది.. పత్రి, పూలు, పండ్ల ధరలు బాగా పెరిగాయి. వీధుల్లో పందిళ్లు చాలా వరకు తగ్గిపోయాయి. గణపతి నవరాత్రులకు సిద్ధమవుతున్న సమయంలో విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి బీభత్సం సృష్టించడంతో ప్రజలు ఇంకా కష్టాల నుంచి తేరుకోలేదు. వరద ప్రభావం లేనిచోట్ల ఒకింత పండుగ సందడి కనిపిస్తున్నా సాదాసీదాగానే వ్యాపారాలు సాగుతున్నాయి.ఇదే సమయంలో విజయవాడలోనే మకాం వేసి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న సీఎం చంద్రబాబు పండుగ సందేశం ఇచ్చారు. వాడవాడలా చవితి పందిళ్లతో కళకళలాడాల్సిన సమయంలో వచ్చిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడ ప్రజలను తీవ్ర కష్టాల పాలుచేశాయని చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. వారి బాధలు తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రజలు సాధారణ జీవితం పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పండుగ చేసుకుంటూనే సహాయక కార్యక్రమాలు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమించింది. దీంతో పాటు బీసీ కమిషన్ చైర్మన్, బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను ఎంపిక చేసింది.తెలంగాణలో విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పు తీసుకురావాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన విషయంలో సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమించింది. దీంతో పాటు బీసీ కమిషన్ చైర్మన్, బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను ఎంపిక చేసింది.విద్యా కమిషన్ చైర్మన్తో పాటు మరికొన్ని కమిషన్ల చైర్మను కూడా ప్రకటించింది ప్రభుత్వం. వ్యవసాయ కమిషన్ చైర్మన్గా కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డిని ఎంపిక చేసింది. బీసీ కమిషన్ చైర్మన్గా జి.నిరంజన్ నియమించింది. ఇక బీసీ కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను నియమించారు. నామినేటేడ్ పదవుల భర్తీలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్.. రాబోయే రోజుల్లో ఎవరెవరికి పదవులు కట్టబెడుతుందో అనే ఉత్కంఠ కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



ప్రజా గొంతుక డెస్క్

పార్టీలో సీనియర్లు, జూనియర్లు అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి మహేష్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మహేష్ గౌడ్.. సీఎంతో భేటీ అయ్యి తన ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ కొత్త బాసుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ను సీఎం రేవంత్ రెడ్డిఅభినందించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని.. ఇందుకు తన నియామకమే నిదర్శనమని ఉదహరించారు. త్వరలోనే పార్టీలో పదవుల భర్తీ ఉంటుందన్న మహేష్ గౌడ్.. పార్టీని నమ్ముకుని ఉన్నవారికి తప్పక న్యాయం జరుగుతోందని చెప్పారు.

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించిన రాహుల్ గాంధీ గారికి కృతజ్ఞతలు.

తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 6 :



గౌడ బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టి పిసిసి అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా , వివాదరహితుడుగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షినియమన్నారు ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బీసీ నాయకుడుగా అన్ని సంఘాల తరఫున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బుడ్డ భాగ్యరాజ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## విఘ్న గణపతికి విశేష పూజలు..

కుటుంబ సమేతంగా పాల్గొన్న మాజీమంత్రి జగదీష్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గణపతి నవరాత్రులు ప్రారంభమైన సందర్భంగా ఆది దేవునికి మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో సతీమణి గుంటకండ్ల సునిత జగదీష్ రెడ్డి, కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డి లతో కలిసి పూజల్లో పాల్గొని ప్రజలందరికీ మరోమారు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబంతో మర్యాదపూర్వకంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని ప్రజా భవన్ లో కలిశారు. వారికి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

## ఖైరతాబాద్ గణేషుడి తొలిపూజలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖైరతాబాద్ గణేషుడు సప్తముఖ మహాశక్తి గణపతిగా దర్శనమిస్తున్నారు. 70 ఏండ్ల ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రస్థానంలో తొలిసారి 70 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పైన మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఖైరతాబాద్ బడా గణేషుడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారి స్వామివారి తొలిపూజలో పాల్గొన్నారు. అంనంతరం మాట్లాడుతూ.70 ఏండ్ల నుంచి దేశం దృష్టినంతా ఆకర్షించేలా వినాయకుడి ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకే గర్వకారణమని చెప్పారు. నిష్టతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ద్వారా శాంతి, మతసామరస్యం, పాడిపంటలతో రాష్ట్రం వర్ధిల్లుతుందని తెలిపారు.ప్రభుత్వం గణేష్ ఉత్సవాలను ప్రతిష్మాత్మకంగా తీసుకున్నదని చెప్పారు. హైదరాబాద్‌లో 1.40 లక్షల గణేషుడి విగ్రహాలను నెలకొల్పారని, మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. అకాల వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భారీ వరదలు వచ్చినప్పటికీ తక్కువ నష్టంతో బయటపడ్డామని వెల్లడించారు.అంతకుముందు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన వినాయకుడి పూజలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ దంపతులు కూడా పాల్గొన్నారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతికి ప్రతి ఏడాది గవర్నర్ తొలిపూజ నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతున్నది. ఈ ఏడాది మొదటి సారి సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి తొలిపూజకు హాజరుకానున్నారు. సాయంత్రం 3గంటల ప్రాంతంలో తెలంగాణ గవర్నర్ హాజరవుతారని ఉత్సవ కమిటీ తెలిపింది.



## పులుసు బొంత ప్రాజెక్టుకి త్వరలో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో పులుసు బొంత ప్రాజెక్టు కొరకు మన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషితో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, పులుసు బొంత ప్రాజెక్టును జిల్లా ఫారెస్ట్ అధికారులు పర్యవేక్షించి ఆమోదం తెలపడం జరిగింది.కావున త్వరలోనే పులుసుబొంత ప్రాజెక్టు సాకారం కానుందని తెలియచేసారు. పులుసు బొంత ప్రాజెక్టు కలను సాకారం చేస్తున్నందుకు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు కి పినపాక నియోజకవర్గ ప్రజలు తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ఆర్ కె షాపింగ్ మాల్ కు విచ్చేసిన డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వినాయక చవితి సందర్భంగా ఆర్ కె షాపింగ్ మాల్ కు విచ్చేసిన భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు వినాయక చవితి పర్వదిరాన్ని సంతరించుకొని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీసమేతంగా,భద్రాచల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డిపట్ల సత్య లింగం ఆర్కెషాపింగ్ మాల్ కు విచ్చేయడం జరిగింది.ఆర్ కె మాల్ కు విచ్చేసిన తెల్లం వెంకట్రావు దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి, ఆర్కె షాపింగ్ మాల్ ప్రొప్రైటర్ దొడ్డిపట్ల కోటేష్ పుష్పగించం అందించి సాదరంగా స్వాగతం పలకడం జరిగింది.అనంతరం యు బి రోడ్డు వస్త్ర వ్యాపార సంఘ నాయకులు రజనీర్ టాప్ తాళ్లపూడి రాము,పద్మ క్లాస్ షోరూం సుధాకర్, సాయి ఫ్యాన్సీ వేణు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.భద్రాచలం శాసనసభ్యులతో పాటుగా మాజీ జెడ్పిటిసి భీమవరపు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా రాము గారు.ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి. మెదక్ జిల్లా ఎస్పీ:

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 7 :



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, ఈద్ – మిలాద్ – ఉన్ – నబీ, ఇతర పండుగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. వినాయక చవితి మండపాల నిర్వాహకులకు పి ఎస్ కమిటీ సభ్యులకు సూచనలు చేస్తూ ఒక మతాన్ని ఇంకో మతం వారు ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సాంస్కృతి మెదక్ జిల్లాలో ఉందన్నారు.

## దివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న ప్రజలను,రైతులను ఆదుకోవాలని

సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా
/సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండలంలోని దివిస్ పరిశ్రమ కాలుష్యం వల్ల చుట్టుపక్కల గ్రామాలు భూగర్భ కాలుష్యంతో నీరు కలుషితమై ప్రజలకు, మూగజీవాలకు త్రాగునీరు కరువైందని చౌటుప్పల్ మండల సిపిఎం కార్యదర్శి గంగాదేవి సైదులు అన్నారు. మహిళలకు గర్భకోశన వ్యాధులు,క్యాన్సర్ వ్యాధులు వ్యాపిస్తా ఉన్నాయని ప్రజల ప్రాణాలతో దివిస్ పరిశ్రమలు చెలగాటమాడుతుందని అన్నారు మూగజీవాలకు చర్మ వ్యాధులు వ్యాపిస్తావునని అన్నారు వ్యవసాయ భూములు ఎడారిగా మారుతా ఉన్నాయని అన్నారు కాలుష్యాన్ని అరికట్టడంలో పిసిబి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పరిశ్రమల యాజమాన్యాలతో లాలూచీ పడతా ఉన్నారని అన్నారు దివిస్ పరిశ్రమ చుట్టుపక్కల గ్రామాలలో దివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న రైతులను ప్రజలను సిపిఎం బృందం వెళ్లి వాళ్ళ సమస్యలను అధ్యయనం చేసిందని అన్నారు దివిస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న ప్రజలతో రైతాంగంతో వారి యొక్క సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు

## రావి నారాయణ రెడ్డి చరిత్రను ప్రతిఒక్కరు తెలుసుకోవాలి .

సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్.
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణ రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా శనివారం జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయం వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అథితులుగా పాల్గొని మాట్లాడుతూ....నాడు నిజాం రాజు భారతదేశంలో విలీనం చెయ్యకుండా స్వతంత్ర దేశంగా ఉంటానని చెప్పి సొంత సైన్యాన్ని రాజాకర్ ను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడిగా కాశింరజ్వి, ఉపాధ్యక్షుడిగా విసునూర్ రామచంద్రారెడ్డి ని నియమించి పేద ప్రజలను హింసిస్తుంటే ఈ బానిసత్వాన్ని రూపుమాపడానికి ఆంధ్ర మహాసభ,కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రైతాంగ పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చి సాయుధ పోరాటం నిర్వహించాలని సంతకం చేసిన వారిలో రావి నారాయణ రెడ్డి ఒకరని తెలిపారు.తాను భూస్వామి కుటుంబానికి చెందినప్పటికి కమ్యూనిజం స్ఫూర్తితో తనకు చెందిన వందల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన మహానుబావుడని అన్నారు. మొదటి సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన చరిత్ర వారికే ఉందన్నారు.నేడు మెజార్టీ తగ్గినా ఎంతో గణపోరాట చరిత్ర గల వారు ఉన్నప్పటికీ వారిని పక్కన పెట్టి చివరికి దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ని కూడా పక్కనపెట్టి మోడీ ప్రారంభించడం వ్యక్తి పూజ అవుతుందని కావున ప్రజలు రావి నారాయణ రెడ్డి లాంటి నిస్వార్థ నాయకుల జీవితాలను తెలుసుకొని వ్యక్తి అహంతో పెట్టుబడిదారులకు లాభాలు వచ్చేలా నిర్ణయాలను తీసుకుంటూ వారి పార్టీకి వేలకోట్ల రూపాయలను చందా రూపంలో తీసుకొని ఎన్నికల్లో ప్రజలకు డబ్బులు పంచి గెలిచే వారి చరిత్ర తెలుసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, కార్యవర్గ సభ్యులు హరనాథ్,మునిసిపల్ అధ్యక్షుడు రాములు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, సీపీఐ నాయకులు రాజు, ఇమామ్, చారి, జానకిరామ్, కరుణాకర్, నగేష్ చారి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ భారీ విరాళం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలు దెబ్బతిన్న క్రమంలో, అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ విరాళం అందించింది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎంమల్లు భట్టి విక్రమార్కకి రూ.2 కోట్ల ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్,ఏఐసీసీ మెంబర్,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.ప్రకృతి వైపరీత్యంతో అనేక ప్రాంతాలు దెబ్బతిన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ క్రమంలో తమ వంతు సహాయంగా కార్పొరేషన్ నుంచి ప్రభుత్వానికి వితరణ అందించడం జరిగిందని తెలిపారు.అన్ని ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి,కార్పొరేషన్ జిఎం స్కైలాబ్స్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం సురేందర్ రెడ్డి,బసవరాజు సారయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజించాలి

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్
కన్నులపండువగా 500 బంకమట్టి వినాయక విగ్రహాలు, జ్యూట్ బ్యాగ్ లు, చేతి సంచులు, గులాబీ మొక్కల పంపిణీ





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రకృతి సమతుల్యత కోసం, మంచినీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకునితో తొలి పండుగ వినాయక చవితి ని జరుపుకోవాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మికాంత్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా శనివారం నాడు ఉదయం చల్లా బ్రదర్స్ చల్లా లక్ష్మికాంత్ , చల్లా లక్ష్మిప్రసాద్ ల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని విటి రోడ్ భూమిరెడ్డి హాస్పిటల్ సమీపంలో 500 మందికి అరటి ఆకులలో పెట్టి బంకమట్టి వినాయక విగ్రహాలు, జ్యూట్ బ్యాగ్ లు, చేతి సంచులు, గులాబీ మొక్కల పంపిణీలి అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. భక్తుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మికాంత్ మాట్లాడుతూ కెమికల్స్ వున్న విగ్రహాలు చెరువులలో నిమజ్జనం చేయడం వలన చెరువులో నీరు కలుషితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మికాంత్ దంపతులు, చల్లా లక్ష్మి ప్రసాద్ దంపతులు, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్, క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, బెలిదె శ్రీనివాసులు, బిక్కుమళ్ల కృష్ణ, మంచాల శ్రీనివాస్ గుప్త, తల్లాడ సోమయ్య, కర్నాటి సురేందర్, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి, వాస నర్సింహరావు, ఓరుగంటి రామ్మూర్తి, ముప్పారపు నాగేశ్వరరావు, తోట కిరణ్, ముప్పారపు నరేందర్, యాదా కిరణ్, వంగవీటి రనేష్, బైరబోయిన శ్రీనివాస్, విడకా వెంకటేశ్వర్లు పలువురు ఆర్యవైశ్య నాయకులు , పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణి



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో శనివారం 28 వ వార్డు లక్ష్మి నగర్ లో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి తో చేసిన గణేష్ విగ్రహాలను పంపిణి చేసినారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలంతా మట్టి తో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో, కాలుష్య నియంత్రణలో, అందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.. మట్టి వినాయకులను పూజించడం తో చెరువులు, జలషయాలు కలుషితం కాకుండా రక్షించ బడుతాయని అన్నారు.. వివిధ రాసయణాల కలయికతో చేసిన, రంగులు వేసి తయారుచేసిన గణేష్ విగ్రహాలను వాడకూడదు అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య . తదితరులు పాల్గొన్నారు

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దు గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ , గౌడ హాస్టల్ డైరెక్టర్ నోముల సిద్దూ గౌడ్ నూతనంగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షులు , శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ ఎన్ ఎస్ యూ ఐ నుంచి రాజకీయ జీవితం ప్రారంభించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి బీసీలకు సముచిత స్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు .

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జమ్మికుంటలో మట్టి వినాయకుడు ప్రతిష్ట

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



గణపతి నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పర్యావరణ -పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలనె ధ్యేయముగా పనిచేస్తున్న సమస్త శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలో సంస్కృతి సంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, అనుకూలంగా నడుస్తున్న ఏకైక సంస్థ ఈ గణపతి నవరాత్రులలో భాగంగా మట్టి గణపతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేళ రాజమౌళి, సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్ష కార్యదర్శులు శ్రీలం శ్రీనివాస్, దాసరి రవీందర్, గర్రెపల్లి నిరూపమా, ప్రధానాచారి గుడికందుల సుదర్శన్, మరియు విగ్రదాతలు అఖిలాండన్ -రాజేందర్ దంపతులు మరియు ఆచార్యులు , పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు దుర్మరణం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఒక యువకుడు విద్యుత్తో షాక్ తో మృతి చెందడం తీవ్ర విషాదం నెలకొంది. శనివారం పండుగ ఉత్సహంలో ఉన్న ఆ యువకుడు గణేష్ మండపంలో లైట్ బిగిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిర్సపల్లి గ్రామానికి చెందిన వంగ వెంకటేష్- లావణ్యలకు యశ్వంత్(17) ఏకైక కుమారుడు. ఇంటర్మీడియట్ చదువుతున్న ఆ యువకుడు వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని వినాయక మండపంలో బల్బు బిగిస్తుండగా బల్బు పగిలి విద్యుద్ఘాతానికి గురయ్యాడు. పక్కనే ఉన్న తండ్రి గమనించి యశ్వంత్ ను వెంటనే హుజురాబాద్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. కానీ అప్పటికే యశ్వంత్ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పండుగ రోజే ఈ సంఘటన జరగడంతో వెంకటేష్ లావణ్య కుటుంబంలో తీరని విషాదం నింపింది. అంతేగాక తమ కండ్ల ముందే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న టౌన్ సీఐ తిరుమల్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సిఐ సూచించారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని ఈ. బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు చేసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానం అమలులోకి తెచ్చిందన్నారు. అనుమతులు పొందిన తరువాత మాత్రమే విగ్రహాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రీన్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విద్యానగర్ చౌరస్తా లో 400 విగ్రహాలు పంపిణీ చేసిన గ్రీన్ క్లబ్ పిఆర్ వొ గండూరి కృపాకర్ పాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యానగర్ చౌరస్తా 45 వ వార్డులో వినాయక చవితి రోజున గ్రీన్ క్లబ్ సూర్యాపేట ప్రజా సంబధాల అధికారి గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో గ్రీన్ క్లబ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వందనపు శ్రీదేవి, అధ్యక్షులు ముప్పారపు నరేందర్ ముఖ్య అతిధులుగా 400 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో మట్టి వినాయక విగ్రహాలను పెట్టి పూజలు చేయాలని అన్నారు. విద్యానగర్ నందు వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సెక్రటరీ తోట కిరణ్, ట్రెజరర్ ఉప్పల శ్రవణ్ , పెద్దలు ముప్పారపు నాగేశ్వరరావు, తల్లాడ రామచంద్రయ్య, బెజగం ఫణి, గుడుగుంట్ల విద్యాసాగర్, మంచాల శ్రీనివాస్, దయాకర్ రావు, వంగవీటి రమేష్, మిట్టపల్లి రమేష్, బంధు శ్రీధర్, తల్లాడ శేషగిరిరావు, కూర శ్రీనివాస రావు, కుక్కడపు భిక్షం, అనిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఉద్యమకారులు

సంగిశెట్టి క్రిస్టఫర్.
యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 7
ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను. ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు చెప్పడం జరిగింది అలాగే ఈనెల 27న సికింద్రాబాద్. లోని అధికార కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఆరవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున. మంత్రి గారిని రావాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి పొన్నం. ప్రభాకర్ మాట్లాడుతూ తప్పకుండా కార్యక్రమానికి వస్తానని చెప్పారని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి.నల్లగొండ జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్. రాష్ట్ర. నాయకురాలు. జానకి రెడ్డి..మారగోని శ్రీనివాస్ గౌడ్..శీలం స్వామి. బత్తిని రవి.. గంధం మల్ల. మల్లమ్మ. నర్సిమ.. మంటి రమేష్. కదిరేణి. స్వామి. .గంగాధరి.సత్తయ్య. పబ్బు లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు

## తొలి పూజలు అందుకున్న గల్లీ యూత్ గణనాథుడు

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా, గ్రామంలోని ఎస్ సి కమ్యూనిటీ హాల్ దగ్గర గల్లీ యూత్ గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుడికి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహ ధాత ముత్యాల పెద్ద సాయిలు రాములమ్మ, చాడ వెంకటేష్ శోభ కుటుంబం తొలి పూజ కార్యక్రమాలు నిర్వహించగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందించిన చైర్మన్ రాయల

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం జిల్లా



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసితండా లో 70 కుటుంబాలకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తన సొంత ఖర్చు తో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అకేరు వరద ప్రభావం తో రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. నేడు రాకాసి తండా గ్రామానికి వెళ్లి బాధితులతో రాయల నాగేశ్వరరావు మాట్లాడారు. వారికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అందులో భాగంగా ప్రభుత్వం వరద బాధితులకు ఇస్తున్న సాయం తో పాటుగా తన వంతు సాయం గా 70 కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఆయన సొంత ఖర్చుతో ఇచ్చారు. ఆ సరుకులను రాకాసి తండా గ్రామస్తులు కు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం గిడ్డంగుల సంస్థ మేనేజర్ సుందర్ లాల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు గుగులోతు మోహన్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపులను సద్వినియోగంచేసుకోండి.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందుప్రతిమంగళవారం బుధవారంమరియుశు క్రవారం సదరంక్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణఅభివృద్ధిఅధికారి,నర్సింగరావుఒకపత్రిక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా డిఆర్డిఏ అధికారినర్సింగరావుమాట్లాడుతూ,అర్హత గలవికలాంగులుమొదట మీసేవ కేంద్రాలలో సెప్టెంబర్ నెల 2024 ఆఖరి వరకు సదరం స్లాట్,బుకింగ్,చేసుకోవాలని తర్వాత సర్టిఫికెట్స్ కొత్తవిమరియు,రెన్యువల్ చేసుకోవడానికి వీలవుతుందనినర్సింగరావు అన్నారు. నిర్ణయించినతేదీలప్రకారం ప్రభుత్వ హాస్పిటల్ నందుహాజరుకావాల్సిందిగానర్సింగరావుతెలిపారు. సెప్టెంబర్ నెల 10, 17, 24 తేదీలలో (కంటి) వికలత్వం గల వారికి 11, 18, 25 తేదీలలో (శారీరక వికలత్వం) గల వారికి12,19,26,తేదీలలో(శారీరక,మానసిక వికలత్వం) గల వారికి 13 , 20, 27 తేదీలలో (చెవిటి,మూగ)వికలత్వం గలవారికి సదరం క్యాంపులునిర్వహిస్తున్నట్లునర్సింగరావుతెలియజేశారు. సదరంక్యాంపులకుహాజరైన వారికి అదే రోజు (సదరంసర్టిఫికెట్)ఇవ్వనున్నట్లుజిల్లాగ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నరసింహారావుతెలియజేశారు.

## గుంతల మయంగా పెద్ద చెరువు కట్ట రోడ్డు దుస్థితి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 7 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట రోడ్డు గుంతల మయంగా, చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు గుంతలలో నిలిచి, చెరువు కట్ట పైనుండి పిల్లుట్ల, లింగోజిగూడ,రత్నాపూర్, కొత్తపేట్, అల్లీపూర్, గిరిజన తండాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు, ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఉన్నతాధికారులు, తక్షణమే స్పందించి పెద్ద చెరువు కట్ట రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు, పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## యువత యూత్ ఆధ్వర్యంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని యువత యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరంగం సంపత్ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు మొదటి రోజు శ్రీరంగం సంపత్ దంపతులు పూజలో పాల్గొన్నారు గత 25 సంవత్సరాల నుండి మహా గణపతి నవరాత్రి ఉత్సవాలను నెక్కొండ మండల కేంద్రము లోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తూ భక్తుల మన్ననలను పొందుతున్న యువత యూత్ ఏక తాటిక 25 సంవత్సరాల నుండి శ్రీరంగం సంపత్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందుతున్నారు ప్రతి సంవత్సరం మహాన్నదాన కార్యక్రమం తో పాటు నైవేద్యం పులిహోర రకరకాల వంటకాలతో విగ్నేశ్వరుడూ ఆరగించిన అనంతరం భక్తులకు పంచుతున్నారు యువత యూత్ కుటుంబ సభ్యులందరికీ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులు ఉంటాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మహానంది అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగారంజిత్ రెడ్డి చేతుల మీదుగా వెలగ పండ్ల మొక్క అంబేద్కర్ సెంటర్లో నటించారు ఈ కార్యక్రమంలో, చల్లా శ్రీపాల్ రెడ్డి, మెదం సురేష్, కుసుమ చెన్నకేశవులు ,గంధం సుధాకర్ ,మేర్గు విజయ్, కొల్లి రామచంద్ర రెడ్డి ,ఎండి అన్వర్ పాషా , పేరళ ఉపేందర్, కొల్లు హరి, శ్రీరంగం శ్రీనివాస్ , పబ్బతి సుధాకర్ ,జీజుల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# యశ్వంత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన వోడితల ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



మండలంలోని సిర్సపల్లి గ్రామములో విద్యుత్ ఘాతంతో యశ్వంత్ (17)విద్యార్థి మృతి చెందగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%&% పండగపూట ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టమని వారి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు.వినాయక మండపాల వద్ద మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు,యువకులు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

# నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శిగాు- దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//



పాత్రికేయ మిత్రుడు సాహచరుడు. ఎంతోకాలంగా టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) కి ప్రాతినిధ్యం వహిస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతిని ఎదుర్కొంటూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ ఎన్నో సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులకు తలొగ్గకుండా నిస్వార్థంగా పత్రికా రంగంలో మీకంటూ ఒక గుర్తింపు తో ప్రజా మన్నులను పొందుతున్న మీరు నేటీకైనా జిల్లాలో ప్రాతినిధ్యం చేపట్టడం ఎంతో శుభ సూచకంజిల్లా ప్రెస్ క్లబ్కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషదాయకం ఈ శుభ సందర్భంగా జిల్లాలో ఉన్న పాత్రికేయులకు వన్నె తెచ్చే విధంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ పాత్రికేయ మిత్రుల సహజమైన సమస్యలును ముందుండి చక్కబెడుతారని ఆశీస్తూ..నూతన కార్యవర్గంలో నల్లగొండ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకొనబడిన శుభ సందర్భంగా శుభాభినందనలు

## కొలువుదీరిన గణనాథులు మండపం వద్ద అన్నదానం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండల లోని వివిధ గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు వినాయక మండపాల వద్ద గణపతి దేవుడు తొమ్మిది రోజులు పూజలు అందుకోనున్నారు భక్తులు భక్తి శ్రద్దలతో ఒక నిష్టతో పూజించే దేవుడు గణపతి దేవుడు తొమ్మిది రోజులు ఒక పొద్దుతో నవగ్రహాల పూజలు చేస్తారు ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మల చంద్రయ్య, సంగం నాయకులు రామడుగు కృష్ణ రామడుగు వెంకటేష్.రామడుగు మల్లయ్య. శాతల్ల సమ్మయ్య.శాతల్ల రవి. శాతల్ల కుమార్. శాతల్ల విష్ణు. మడికొండ రాకేష్.రామడుగు శ్రీనివాస్. రామడుగు శ్రావణ్. శాతల శేఖర్. పైడిపల్లి రమేష్. పైడిపల్లి కిషన్. సంగం పెద్దమనుషులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్

# నియామకం పట్ల హర్షం



ప్రజా గొంతుక న్యూస్,గంగారాం సూర్యాపేట: గౌడ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల గంగారాం గౌడ సంక్షేమ సంఘం నాయకులు గిరగాని ప్రవీణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం గౌడ సామాజిక వర్గానికి గౌరవాన్నిచ్చే విధంగా ఉందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ నియామకం గౌడ సామాజిక వర్గం ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ వివాదరహిత నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత చురుకైన నాయకులలో ఒకరిగా ఉన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియామకంలో కీలక పాత్ర పోషించినందుకు తెలంగాణ వ్యాప్తంగా గౌడ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం గౌడ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతను మరింతగా పెంచుతుందని అన్నారు .మహేష్ కుమార్ గౌడ్ నియామకానికి విశేష కృషి చేసిన ఏ ఐ సి సి అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గౌడ సామాజిక వర్గం తరపున రాహుల్ గాంధీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## టీపిసిసి అధ్యక్షులు గా నియమించబడిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హర్తిక శుభాకాంక్షలు...

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం రహమత్ నగర్ కు చెందిన మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి దశలో నుండే ఎన్ ఎస్ యు ఐ లో చేరారు. అప్పటి నుంచి కాంగ్రెస్లో కొనసాగారు .ఉమ్మడి రాష్ట్ర హయాంలో పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సామాజిక సమీకరణాల వల్ల అవకాశం రాకున్నా వివిధ హెూదాల్లో పనిచేశారు. 1996 నుంచి1990 వరకు నిజామాబాద్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా 98 వరకు పనిచేశారు. ఆ తర్వాత ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర అధ్యక్షుడిగా 1986 నుంచి 1990 వరకు పని చేసారు.యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా 1998 నుంచి 2000 వరకు పని చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్లో ఆయన సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. మొదట పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా 2000నుంచి 2003 వరకు పనిచేశారు .పార్టీ అధికార ప్రతినిధిగా 2012 నుంచి 2016 వరకు పని చేశారు. 1994లో డిచిపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఉమ్మడి రాష్ట్ర హయాంలో 2013లో రాష్ట్ర వేర్హౌస్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై రెండేళ్ల పాటు కొనసాగారు .ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పలువురు నేతలు పార్టీ మారిన ఆయన కాంగ్రెస్లో కొనసాగారు. 2021 లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశాన్ని కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయనకు జనవరిలో ఎమ్మెల్సీగా ఎంపీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు మంత్రులతో చక్కటి సమన్వయం చేసుకుంటూ పనిచేసిన అనుభవం ఉండడం ముఖ్యంగా గతం మూడేళ్లుగా పార్టీ సంస్థాగత వ్యవహారాలను చక్కబెడుతుండడాన్ని పరిగణలోకి తీసుకున్న అధిష్టానం మహేష్ కుమార్ గౌడ్ బీసీ లో ఎవరికిచ్చినా పరస్పరం సహకరించుకుంటామన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు సమాచారం. అధిష్టానం అన్ని ఆలోచించి చివరికి మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు గా నియమించడం జరిగింది.

## మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి నియామకం పట్ల కనగర్తి గ్రామంలో స్వీట్లు పంపిణీ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



తెలంగాణలో విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి. కొత్తగా విద్యా కమిషన్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.విద్య కమిషన్ చైర్మన్ గా మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళిని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్ గా ప్రకటించిన సందర్భంగా నూతనంగా నియామకమైన మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి నియామకం పట్ల కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా కనగర్తి గ్రామ ముద్దుబిడ్డ, మాజీ ఐఏఎస్ నూతన విద్యా కమిషన్ చైర్మన్ గా ఆకునూరి మురళి నియమకం పట్ల కనగర్థి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారినీ నియమించిన ప్రభుత్వానికి, ఈ ప్రాంతం నుండి నియమితులైన మాజీ ఐఏఎస్ నూతన విద్యా కమిషన్ చైర్మన్ మురళి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండేటి ఐలయ్య, కందుల సదాశివ్, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, కొమురయ్య, రాజయ్య, రామకృష్ణ,రాజయ్య, రమేష్,ఓదెలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వీలైనంత త్వరగా డ్రైనజి పనులను పూర్తి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మునిసిపల్ పరిదిలోని 22 వ వార్డులో డ్రైనజి పనులను ప్రారంభించిన జమ్మికుంట మునిసిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మునిసిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న-కోటి,స్థానిక కౌన్సిలర్ గుల్లి పూలమ్మ-మొగిలి,కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య,స్థానిక వార్డ్ అధ్యక్షుడు మంద రాజేశ్,యం డీ సలీం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలక వర్గం వచ్చినప్పటి నుండి డ్రైనేజీ లు,రహదారుల మీద ప్రత్యేక దృష్టి సారించామని,ప్రజలకి ఇబ్బంది కలగకుండా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలలో వీలైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.అలాగే వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని,సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,చెత్తా చెదారం ఇంటి చుట్టు ప్రక్కల నిల్వ ఉంచరాదని ప్రజలందరూ మున్సిపల్ ఉద్యోగులకి సహకరించాలని ఆయన కోరారు..

## టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి



టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వెంట స్థానిక కౌన్సిలర్లు మాజీ జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన టీపీసీసీఅధ్యక్షుడికి శుభాకాంక్షలుతెలిపిన దొంత రమేష్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ గౌడ్ హుజురాబాద్ ప్రాంతానికి చెందిన టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారికి తిరుమల శ్రీవారి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుంది అన్నదానికి నిదర్శనం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ గౌడ్ నిదర్శనం అని ఆయన అన్నారు రానున్న రోజుల్లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో పటిష్టమవుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని ప్రజలు ఆదరించి అద్భుతమైన విజయాన్ని అందించారని దీనిని ముందుకు తీసుకు వెళ్లడానికి మహేష్ గౌడ్ నేతృత్వంలో పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు దొమ్మటి వెంకటేశ్వర్ గౌడ్ ఉన్నారు.

# లిమ్స్ హాస్పిటల్లో గణపయ్యకు పూజలు

లిమ్స్ హాస్పటల్ ఎండీ డాక్టర్ రాంరాజ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ లోని లిమ్స్ హాస్పిటల్లో శనివారం వినాయక చతుర్థిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించరు, శంషాబాద్ లిమ్స్ హాస్పటల్ ఎండీ డాక్టర్ రాంరాజ్ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఎండీ డాక్టర్ రాంరాజ్ మాట్లాడుతూ.. గణపయ్య చల్లని ఆశీస్సులు తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా స్వామిని కోరినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా వినాయకుడిని అధిష్టించారు. ఈ పూజ కార్యక్రమంలో,డాక్టర్ నితీష్ రెడ్డి,డాక్టర్ గవర్ధన్, డాక్టర్ స్మిత్ర,డాక్టర్ అనిల్ సంబంధించిన డాక్టర్స్, నరుసు హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని కుటుంబానికి

# బీపీ నాయక్ భరోసా



ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

పదివేల రూపాయల ఆర్థిక సహాయం అశ్విని లాంటి యువ శాస్త్రవేత్తలను కోల్పోవడం అత్యంత బాధాకరం ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, వారి తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్. ఇక్రిసాట్ లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చతిస్గడ్ రాయపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో వరద ముంపులో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచిన సంగతి అందరికీ తెలిసినదే. శనివారం అశ్విని కుటుంబ సభ్యులను బీపీ నాయక్ పరామర్శించారు, ముందుగా వారి చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆ తర్వాత కుటుంబానికి పదివేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,నర్సింగ్ శ్రీనివాస్, అడపా పుల్లారావు, సంతోష్, తొగర శ్రీను, తురక అనిల్, ప్రేమ్, రమేష్ నాయక్, సూర్య, గోపి, ధనుష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ యూత్ ఆధ్వర్యంలో గణపతి ఊరేగింపు.




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియా 19 వార్డులో గరుడ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణ నుండి కొత్తపల్లి ఏరియా వరకు గణపతి ఊరేగింపు కార్యక్రమంలో పట్టణ సిఐ వరగంటి రవి, ఇల్లంతకుంట మాజీ చైర్మన్ దేశని కోటి, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, పొనగంటి మల్లయ్య, సంపత్, పొన్నగంటి రాము, మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా

## వినాయక చవితి వేడుకలు...

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన...శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ. అడ్మిన్ డీసీపీ సి రాజు ,ఇతర అధికారులతో లతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.సందర్భంగా సీపీ మాట్లాడుతూ.ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్పూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు , యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదేరీతిలో ఈరోజు నుండి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.పూజా కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్, ఆర్ ఐ సంపత్, ఆర్ఎస్ఐ శ్రావణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



పోతిరెడ్డిపల్లి గ్రామంలో వినాయకుడి పండుగ రోజు అపశృతి, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజవర్గం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో వినాయకుని తీసుకురావడంకోసమని %ూ 02ఖణ% 4865 గల ట్రాక్టర్లో ఊరు నుండి జమ్మికుంటకు బయలుదేరుతున్న ట్రాక్టర్ ను జమ్మికుంట నుండి కొండపాక కు వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను ఢీకొన్న కారు, ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న వారికి పలువురికి గాయాలు వారిని స్థానికులు వెంటనే, జమ్మికుంట లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## మట్టి గణపతియే మహాగణపతి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 7:




మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో వినాయక పండగ ను పురస్కరించుకొని గ్రామ యువ నాయకులు పర్యావరణ పరిరక్షణ భాగంగా పాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసినటువంటి వినాయకుల ప్రతిమలను వాడితే పర్యావరణం కలుషితం అవుతుందని గ్రామంలో మట్టి వినాయకులను గ్రామ యువ నాయకులు సొంత డబ్బులతో తయారు చేయించి గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి నాగరాజు, బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, బొమ్మిడాల శంకర్, దినేష్ రెడ్డి, పిల్లి మధు, పెద్దపులి మహేష్, బబ్బురి శివ, పిల్లి మధు, బందారి క్రాంతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి

అంగన్వాడీ టీచర్ కుషనపల్లి మీనా



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మాదారం టౌన్షిప్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కవిత ఆదేశాల మేరకు తాండూర్ మండలంలోని అంగన్వాడి సెంటర్ 3 లో అంగన్వాడి టీచర్ కుసనపల్లి మీనా అంగన్వాడి అమలు చేస్తున్న ప్రీస్కూల్ పిల్లలకు బరువులు చూసి బలహీనంగా ఉన్న పిల్లలకు ఆహారం అందిస్తూ బాలామృతం ప్లస్ పెట్టాలని కాలనీలో గృహాలకు వెళ్లి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించినారు కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించి తల్లులకు పిల్లలకు గర్భిణీలకు కిశోర బాలికలకు అవగాహన కల్పించడం అయినదని అంగన్వాడీ టీచర్ కుషనపల్లి మీనా పేర్కొన్నారు

## కరెంట్ బిల్లు కట్టలేక చీకట్లో బతుకుతున్న కుటుంబం

అండగా నిలిచిన మేము సైతం ఫౌండేషన్,రిపోర్టర్ గోరె
ప్రజా గొంతుక సెప్టెంబర్ 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని గత నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన కరెంట్ బిల్లు కట్టుకోలేక చీకట్లో బ్రతుకుతున్న కుటుంబానికి అండగా నిలిచిన మేము సైతం ఫౌండేషన్ మరియు రిపోర్టర్ గోరె.దమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో రాజీన్ని పొలమ్మ అనే కుటుంబం గత నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన బిల్లును కట్టలేకపోతే కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు ఇంటి కరెంటు వైర్ కలెక్షన్ కట్ చేయడం జరిగింది.అప్పటి నుంచి చిన్న పిల్లలతో చీకట్లో నే ఉంటున్న విషయం తెలుసుకున్న ప్రజాతంత్ర రిపోర్టర్ గోరె మరియు మేము సైతం ఫౌండేషన్ వారి సహకారంతో కరెంటు బీల్లు కట్టి డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి శనివారం నాడు మరల కనెక్షన్ ఇప్పించడం జరిగింది.కుటుంబ సభ్యులు ప్రజాతంత్ర రిపోర్టర్ మరియు మేము సైతం ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మద్దిమడుగు నూతన డైరెక్టర్ హలరాజుకు కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పదర గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్మ హలరాజు యాదవ్ మద్దిమడుగు దేవాలయ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాలలో నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు, అసోసియేషన్ సభ్యులు పరశు రాముదు,శ్రీను యాదవ్,బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాలరాజు యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణకి,పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం సన్మానం చేసిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## జంట జలాశయాల గేట్ల ఎత్తివేత. .. ప్రజలకు అధికారుల కీలక సూచనలు



ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు పడుతన్నాయి. హైదరాబాద్?లో వర్షాలు దంచికొడుతుండటంతో జంట జలాశయాల గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. వరద వస్తుండటంతో ఉస్మాన్ సాగర్ 2 గేట్లు, హిమాయత్ సాగర్ ఒక గేటు ఎత్తివేశారు. దీంతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బల్దియా అప్రమత్తం చేసింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఎగువ ప్రాంతాల నుంచి జంట జలాశయాలకు వరద పోటెత్తడంతో అధికారులు ఈరెండు జలాశయాల గేట్లు ఎత్తివేశారు.తెలంగాణలో మరోసారి భారీ వర్షంమరోవైపు తెలంగాణకు మరోసారి భారీ వర్ష సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భద్రాద్రి, ఖమ్మం, భూపాలపల్లి, మహబూబాబాద్.. మెదక్, ములుగు, సూర్యాపేట జిల్లాలకు రెడ్ అలెర్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆదిలాబాద్, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, నిర్మల్, నల్గొండ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వివరించారు. నిజామాబాద్, సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

## వాడవాడలా కొలువుదీరిన గణనాథులు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా వాడవాడలా గణనాథులు కొలువుదిరారు. లక్ష్మీనగరం, దుమ్ముగూడెం, సీతారాంపురం, పర్ణశాల, సీతానగరం, వంటి ప్రధాన గ్రామాలతో పాటుగా పల్లె ప్రాంతాలలో కూడా భారీ గణనాథులు కొలువు తీరారు. ముఖ్యంగా గ్రామాలలోని యువత వారి వారి గ్రామాలలో భారీ సెట్టింగ్లు ,లైటింగ్ లు, డీజే సౌండ్, అందమైన డెకరేషన్లతో ఉత్సవ మండపాలను అందంగా తీర్చిదిద్దారు. తదుపరి డప్పు వాయిద్యాలతో, వేదమంత్రోచ్ఛరణల నడుమ భక్తిశ్రద్ధలతో గణనాథుడుని ప్రతిష్టించారు. మా గ్రామంలో ఎటువంటి విఘ్నములు కలగజేయకుండా, సకాలంలో పాడిపంటలు పండాలని, మా గ్రామాన్ని చల్లగా కాపాడాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తూ గ్రామ పెద్దల సహకారంతో గ్రామ యువత ఎంతో ఉత్సాహంగా శనివారం నుండి గణపతి నవరాత్రులను ప్రారంభించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం గణపతి నవరాత్రి మండపాలకు ఉచితంగా విద్యుత్ అందించగా, గణపతి నవరాత్రుల మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉత్సవ కమిటీలను పోలీసు శాఖ ఆదేశించింది.

## వెన్నెల గడ్డ చెరువును సందర్శించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల వెన్నెల గడ్డ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. రోడ్డు విస్తరణ, వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం తగిన ఏర్పాట్లు చేయాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి జీడిమెట్ల డివిజన్ శాఖ కన్వీనర్ నల్ల జై శంకర్ గౌడ్ , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి జీడిమెట్ల శాఖ వారు పులి బలరాం , రంగంపేట సతీష్ , హరి , సతీష్, ఝాన్సీ, నాగమణి , కురుమూర్తి. రామ్మూర్తి , సంజీవ రెడ్డి, శ్రీనివాస్, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సహాయం పేదలకు వరం... హరికృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



సీఎం సహాయని చెక్కులు పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ నాయకుడు బొల్లు హరికృష్ణ అన్నారు శుక్రవారం శనివారం నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో విడుదలైన రాణీథార్ పల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను. మండలంలోని రాణీథార్ పల్లి గ్రామంలో బాదితులు గుర్రం లక్ష్మయ్య %౦/శీ% సత్తయ్య..బొమ్ము యాదమ్మ %ఓ/శీ% వెంకటయ్య.. ఉగ్గపల్లి లింగుస్వామి %౦/శీ% యాదయ్య..ఆడెపు వెంకటమ్మ %ఓ/శీ% నాగయ్య లకు సుమారు 74 వేల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలే శ్రీనివాస్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ బొల్లు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ గ్రామసోషల్ మీడియా అధ్యక్షుడు బొడ్డు పల్లి నరేష్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ నాయకుడు గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు

## భాగ్యరథి డిగ్రీ కాలేజీ లో గణేశ పూజ వేడుకలు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



చింతల్ భగ్యరధి డిగ్రీ కాలేజీ లో గణేశ పూజను శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను కాలేజీ విద్యార్థులు,నిర్వహణ సభ్యులు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో పాటు హాజరయ్యారు. ప్రిన్సిపల్ గోవింద్ రెడ్డి, బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.పూజ కార్యక్రమాన్ని డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ తన కుటుంబంతో కలిసి నిర్వహించారు, తర్వాత ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతమై, కాలేజీ ఆవరణలో ఆధ్యాత్మిక శక్తి మరియు ఉత్సాహం నిండిపోయింది.భగ్యరాధి డిగ్రీ కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థులు ఈ అవకాశం తీసుకుని, ఆగామి విద్యా సంవత్సరంలో విజయవంతమైన, సౌభాగ్యవంతమైన కాలాన్ని గడపాలని వినాయకుని ఆశీర్వాదాలను కోరుకున్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు సెప్టెంబర్ 7: ములుగు జిల్లా కేంద్రంలోని, గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు, ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాల జిల్లా కేంద్రంలోని ప్రజలకు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు మట్టి గణపతులను పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ, ఇండియన్ రెడ్ క్రాస్ ములుగు సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ, గత పది సంవత్సరాల నుంచి

ములుగు లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తూ ప్రజలందరికీ పర్యావరణం పై అవగాహన కల్పిస్తున్నారు. మట్టి గణపతిని పూజించడం వలన కాలుష్యం అరికట్టవచ్చు నని అన్నారు. పది సంవత్సరాల నుంచి ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేస్తున్న గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్ మర్చంట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను, లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ కలర్ సొసైటీ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, ఇండియన్ రెడ్ క్రాస్ కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరూప సతీష్, జిల్లా సభ్యులు కొట్టే రాజిరెడ్డి, ఏల్ల మధుసూదన్, లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ప్రెసిడెంట్ మెరుగు రమేష్, కోశాధికారి సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి సాంబశివ, లయన్ ఆడేపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



43వ వార్డు లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: గణపతి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి, జగదీష్ రెడ్డి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 43వ వార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రజలందరికీ విఘ్నాలు తొలగిపోయి సుఖశాంతులు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని, గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.హిందూ సాంప్రదాయం ప్రకారం గణపతి నవరాత్రి ఉత్సవాలను దక్షిణ భారత దేశంలో వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కరుణ శ్రీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరషన్ పరిధిలో శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ గ్రామ పంచాయతీ వద్ద వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపానికి గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి, కోలన్ జనార్దన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా విచ్చేసి విఘ్నాధిపతి అయిన వినాయకుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నామన్నారు. ఈ దైవ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మహేష్ యాదవ్, సత్తి రెడ్డి, కోలన్ రవీందర్ రెడ్డి,టేకుల మహేందర్ రెడ్డి, టేకుల ప్రవీణ్, ప్రవీణ్ కుమార్, నవీన్ యాదవ్, తులసి యాదవ్, సీనియర్ నాయకులు బొర్రా చందు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల లాడ్జీలో విచ్చలవిడిగా వ్యభిచారం

ఆరుగురు విటులు, లాడ్జి మేనేజర్ అరెస్ట్, ఓనర్పై కేసు
రెండు నెలల కిందట పట్టుబడినా పద్ధతి మార్చుకోలే..



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, పట్టణంలో సాయినాథ్ లాడ్జీలో విచ్చలవిడిగా వ్యభిచారం నడుస్తోంది. 'జంటగా రండి... రూ.1,100 చెల్లించండి... రెండు గంటలు ఎంజాయ్ చేయండి' అంటూ లాడ్జీ ఓనర్ ఆఫర్ ప్రకటించడంతో డే అండ్ నైట్ ఆ లాడ్జీ కిటకిటలాడుతోంది. కొంతమంది యువకులతో పాటు అంకుల్స్ సైతం అమ్మాయిలతో వచ్చి గుడుపుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు లాడ్జీపై దాడి చేసి ఆరు జంటలను పట్టుకున్నారు. ఆరుగురు విటులతో పాటు లాడ్జీ మేనేజర్ను అరెస్టు చేసి, ఓనర్పై కేసు పెట్టారు. అమ్మాయిలను సఖి సెంటర్కు పంపారు. మంచిర్యాల టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన సిరిపురం శ్రీనివాస్ బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో సాయినాథ్ రెసిడెన్సీ నిర్వహిస్తున్నాడు. ఇందులో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో శుక్రవారం లాడ్జీ దాడి చేయగా ఆరు జంటలు పట్టుబడ్డాయని తెలిపారు. విటులు సుంకరి శివయ్య (ఆకెనపల్లి, బెల్లంపల్లి), మందాల శివ ఆశిష్ (గోదావరిఖని), గోస్కుల ప్రశాంత్ (వెల్గటూర్), ఆకుల ప్రశాంత్ (గోదావరిఖని), రౌతు కార్తీక్ (గోదావరిఖని), తిరుపతి (లక్సెట్టిపేట)లను అరెస్టు చేశామన్నారు. రూముల్లో మహిళలతో రెండు గంటలు గడపడానికి లాడ్జీ మేనేజ్మెంట్ రూ.1,100 వసూలు చేస్తోందన్నారు. డబ్బులు తీసుకొని వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. మేనేజర్ మోటం జనార్ధన్ను సైతం అరెస్టు చేశామని తెలిపారు. లాడ్జీ ఓనర్ సిరిపురం శ్రీనివాస్ను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. శ్రీనివాస్కు పట్టణంలో ప్రముఖుడిగా పేరుంది. గతంలో మంచిర్యాలలోని విశ్వనాథ ఆలయ కమిటీ చైర్మన్గా పనిచేశాడు. ఆయన రెండు నెలల కిందట ఇదే లాడ్జీలో వ్యభిచారం చేస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. అయినా తీరు మార్చుకోకుండా అదే దందా కొనసాగిస్తున్నాడు. లాడ్జీకి వచ్చే కొంతమంది మహిళలకు పైసలు ఆశచూపి వివిధ ప్రాంతాలకు కూడా పంపుతున్నట్టు తెలిసింది.

## ఇల్లు లేని నిరుపేదకు ఎస్సై అశోక్ రెడ్డి అండ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



ఓదెల మండలంలోని పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఇల్లు లేని నిరుపేద మహమ్మద్ ఖాజా మియాకు మానవతా దృక్పథంతో సాయం అందించ డానికి హామీ ఇచ్చారు. బాధితుడు మహమ్మద్ ఖాజామియాకు ఎలాంటి వ్యవసాయ భూమి లేదు మరియు ఇంటి స్థలం కూడా లేదు. భార్య అనారోగ్య సమస్యలతో మరణించింది .అయితే పొత్కపల్లి ఎస్ఐ గూడెం గ్రామంలో శనివారం పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా వినాయక మండపాల పర్యవేక్షణకు విచ్చేసిన సందర్భంలో నిరుపేద ఖాజామియా ను పరామర్శించి ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మానవతా దృక్పథంతో సానుకూలంగా స్పందించిన ఎస్ఐ కి బాధితుడు మరియు గ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంట చిట్ల శ్రీనివాస్ రమేష్, శ్రీనివాస్, శ్రీధర్, రాములు, రామస్వామి, మల్లేష్, జలీల్, భాషుమియ తదితరులు ఉన్నారు.

## సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో

### ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 3 విడుదల




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (సెప్టెంబర్ 6):

కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) జనగామ యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 3 యూట్యూబ్ లో శనివారం విడుదల చేశారు.సౌందర్యం కన్న గుణగణాలు ముఖ్యం అని సమాజానికి సందేశాన్ని అందించేదే ఈ లఘుచిత్రం.కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను,డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్,కెమెరా అసిస్టెంట్ భాను, నిర్మాత జి.కృష్ణ,నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను,ప్రియా శర్మ,జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్, గొలుసుల ఎల్లయ్య,మల్యాల జనార్ధన చారి, అయిలా శంకర్,అంబాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు నటించారు.కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చారు.గత రెండు పార్ట్స్ అందరించి వీక్షించిన రీతిగానే ఈ లఘు చిత్రాన్ని స్వాగతించాలని,అలాగే లైక్,కామెంట్,షేర్ చేయాలని సబ్స్కయిబ్ చేసుకోవడం మరచిపోవద్దని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణపయ్యకు పూజలు



మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రజా గొంతుక ,/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వినాయక చతుర్థిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గణపయ్య చల్లని ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా స్వామిని కోరినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా వినాయకుడిని అధిష్టించారు. ఈ పూజ కార్యక్రమంలో 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాల్పూర్ చందు, నాగరాజు సిపిర్ , అయ్యవారిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు భరతసింహ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మురళి, రాంరెడ్డి, ఇంద్రారెడ్డి, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## కొలువు దీరిన గణ నాథుడుకొలువు దీరిన గణ నాథుడు



జనగామ మిషన్ కాంపౌండ్ వద్ద కొలువుదీరిన గణపయ్య



అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# సదాశయంలో మేటి మెరుగు భీష్మాచారి

## గత దశాబ్ద కాలంగా ఆర్గాన్ డొనేషన్ పై విశేష కృషి

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:**




ఆయన గ్రామంలో రోగులకు సేవలందించే ఒక చిరు ఆర్.ఎం.పి వైద్యుడు. కానీ వైద్య విలువలు తెలిసినా మహోన్నతుడు. మరణానంతర మూ జీవితం ఉంటుందని దృఢంగా నమ్మిన వ్యక్తి. అందుకే గ్రామీణ వైద్యంలో తనకున్న పట్టుతో ఎందరినో ఒప్పించి మెప్పించి అవయవ దానాలకు అంగీకరింప చేసి వైద్య సేవా రంగంలో అనితర సాధ్యంగా కృషి చేస్తున్న ఈ గ్రామీణ వైద్యుడు వివరాలు ఇలా ఉన్నాయి.. పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన మెరుగు భీష్మాచారి ఆర్.ఎం.పి వైద్యుడిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా ఆయన పర్యావరణ పరిరక్షణ మరియు నేత్ర, శరీర అవయవదానాలపై అనేక కార్యక్రమాలు నిర్వహించి స్థానికంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు.హనుమకొండ కు చెందిన శ్రావణ్ కుమార్ స్థాపించిన సదాశయ ఫౌండేషన్ లో కార్యదర్శిగా పనిచేస్తూ గత దశాబ్ద కాలంగా ఆర్గాన్ డొనేషన్ పై విశేష కృషి చేస్తున్నారు. ఆయన అనేక వైద్య శిబిరాలు రక్త దానం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు వినాయక చవితి పండుగల్లో మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని కృషి చేస్తున్నారు. ఆయన కృషితో ఇప్పటివరకు 200 నేత్ర దానాలు జరిగి ఓదెల మండలం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మరణానంతరం శరీరాన్ని వృధాగా మట్టిలో బూడిదగా మిగిలిపోనియ్యకుండా వైద్య విద్యార్థుల అవసరాల కోసం ఉపయోగపడాలని కోరడంతో కొందరు అంగీకరిస్తూ దాన పత్రాలు సమర్పించారు. ఈయన ఓదెల మండలంలోని 22 గ్రామాలతో పాటు చుట్టూ ఉండే పట్టణాలలో "సదాశయ ఫౌండేషన్" సభ్యులతో కలిసి నేత్ర మరియు శరీర అవయవ దానాలపై ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వివిధ మెడికల్ కళాశాలలో సైతం తన సేవా కార్యక్రమాలను వివరిస్తూ వైద్య విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతున్నారు.ఈయన విశేషంగా శ్రమించి 2022లో మండలంలోని అబ్బిడిపల్లి గ్రామపంచాయతీ ద్వారా నేత్రదానంపై ఏకగ్రీవ తీర్మానం చేయించారు. ఆ ప్రకారం గ్రామస్తులందరూ తమ మరణానంతరం నేత్రాలను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలో ఓదెల మరియు నాంసాన్ పల్లి తండా గ్రామాల్లో సైతం తీర్మానాలు చేయించారు.స్పెయిన్, ఆస్ట్రేలియా మరియు శ్రీలంక దేశాలు మానవ శరీరం, అవయవ దానాలపై రూపొందించిన చట్టాల స్ఫూర్తిగా ఓదెల మండలంలోని ఈ గ్రామాలు సైతం ముక్తకంఠంతో తీర్మానాలు చేయడం వెనుక భీష్మాచారి కృషి ఎంతో ఉంది.సామాజిక సేవారంగంలో ఈయన చేసిన సేవలకు గుర్తింపుగా అనేక ప్రశంసలు లభించాయి.2016 లో పెద్దపల్లి అభివృద్ధి ఫోరం, 2018లో వరంగల్ జిల్లాలో, 2018లో ఓ ఫర్ లైఫ్ మరియు 2020లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ ఇతని సేవలను గుర్తించి గౌరవించాయి. ఓదెల మండలానికి చెందిన నాంసానిపల్లి తండా గ్రామాలు ఏకగ్రీవ తీర్మానంచేశారు.ఇటీవల ఇతడి సేవా భావాన్ని గుర్తించి పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ నేత్రదాన అంగీకార పత్రాన్ని అందజేశారు.ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరుగుతున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి మాట్లాడుతూ.. నేత్ర,అవయవ, శరీరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాల ని కోరారు. నేత్రదానం అంటే మొత్తం కనుగుడ్డు తీయడం కాదని ,కన్ను పైన ఉన్న పల్చని "కార్నియా " అనే పొర మాత్రమేనని, మరణించిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించ కుండా ఇంటి వద్దనేతీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్నియా మార్పిడి కోసం 15 లక్షలకు పైగా అంధులు వేచి ఉన్నారని, అందులో 60 శాతం మంది 12 సంవత్సరాల పిల్లలు ఉన్నారని కాబట్టి పెద్ద మనస్సుతో మానవతా దృక్పథంతో ఆలోచించి నేత్రదానం చేసి మానవ జన్మను చరితార్థం చేసుకోవాలని ఆయన కోరారు .

# గణేష విగ్రహ ఏర్పాటుకు విరాళం

**అందించిన చొప్పరి కొమరయ్య,చోప్పరి రాజశేఖర్**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



వినాయక చవితి సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం,కాశీనగర్ లో ఏర్పాటు చేస్తున్న కాశీనగర్ గ్రామప్రజల ఏర్పాటు చేస్తున్న వినాయక మండపానికి వినాయక విగ్రహం ఏర్పాటుకు కాశినగర్ గ్రామానికి చెందిన చొప్పరి కొమరయ్య, చొప్పరి రాజశేఖర్, రూ.11000(పదకొండు వేల రూపాయలు) విరాళంగా అందజేసినారు. అడగగానే భక్తి చాటుకుని విరాళం అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శిగా- దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//**



పాత్రికేయ మిత్రుడు సాహచరుడు. ఎంతోకాలంగా టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) కి ప్రాతినిధ్యం వహిస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతిని ఎదుర్కొంటూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతూ ఎన్నో సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులకు తలోగ్గకుండా నిస్వార్ధంగా పత్రికా రంగంలో మీకంటూ ఒక గుర్తింపు తో ప్రజా మన్నులను పొందుతున్న మీరు నేటికైనా జిల్లాలో ప్రాతినిధ్యం చేపట్టడం ఎంతో శుభ సూచకంజిల్లా ప్రెస్ క్లబ్కార్యదర్శిగా ఎన్నుకోవడం సంతోషదాయకం ఈ శుభ సందర్భంగా జిల్లాలో ఉన్న పాత్రికేయులకు వన్నె తెచ్చే విధంగా మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ పాత్రికేయ మిత్రుల సహజమైన సమస్యలును ముందుండి చక్కబెడుతారని ఆశీస్తూ..

నూతన కార్యవర్గంలో నల్లగొండ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకొనబడిన శుభ సందర్భంగా శుభాభినందనలు